సిద్దిపేట జిల్లా దుబ్బాక ఎస్సీ బాలుర సాంఘిక సంక్షేమ వసతి గృహంలో విద్యార్థుల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

## గురుకులాల నిర్వీర్యానికి ప్రభుత్వం కుట్ర

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక, డిసెంబర్ 13 : గురుకులాలను నిర్వీర్యం చేయడానికి రేవంత్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా దుబ్బాక ఎస్సీ బాలుర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి ఆయన సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. చలి తీవ్రతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అద్దె భవనంలో వసతులు లేవని , డార్మటరీ గదులు లేక తరగతి గదిలో నిద్రిస్తున్నామని విద్యార్థులు వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో 49 మంది విద్యార్థులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులాల సమస్యలపై అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని చెప్పారు. ఆరు గ్యారంటీల అమలులో రేవంత్ సర్కారు ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. కార్యక్రమంలో దుబ్బాక మాజీ జడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ ఉన్నారు.

## నేడు గురుకులాల్లో 'ఆకస్మిక' తనిఖీలు

- పరిగి, చేవెళ్లలో సీఎం రేవంత్‌రెడ్డి
- పలు ప్రాంతాల్లో మంత్రులు..
- ముందస్తు సమాచారంతో ఇవేం తనిఖీలని విమర్శలు

హైదరాబాద్, డిసెంబర్13 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో పరిస్థితులను తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రితో సహా రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు నేడు (శనివారం) తనిఖీలు నిర్వహించనున్నారు. అక్కడే విద్యార్థులతో కలిసి భోజనం చేసి పరిస్థితులను అడిగి తెలుసుకోనున్నారు. పరిగి, చేవెళ్ల గురుకులాలను సీఎం రేవంత్‌రెడ్డి, ఖమ్మం జిల్లా మధిరలోని బీసీ బాలికల పాఠశాల, బోనకల్ గురుకులాలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, భూపాల్లిపల్లి, మైలారం, గణపురం గురుకులాలను మంత్రులు దామోదర రాజనరసింహ, శ్రీధర్‌బాబు, ఖమ్మం జిల్లా మాదిరిపురం, తిరుమలాయపాలెం గురుకులాలను పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, షేక్‌పేట గురుకులాన్ని పొన్నం ప్రభాకర్, హత్నూర, సంగారెడ్డి గురుకులాలను కొండా సురేఖ, నేరడిగొండ, ఆదిలాబాద్ గురుకులాలను సీతక్క, భద్రాద్రి కొత్తగూడెంలోని గండుపల్లి, దమ్మపేట గురుకులాలను తుమ్మల నాగేశ్వరరావు, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్ గురుకులాలను జూపల్లి కృష్ణారావు తనిఖీ చేయనున్నట్టు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగానే సమాచారమిచ్చి తనిఖీలకు పూనుకునే తీరును ఎండగడుతున్నారు.

## వర్సిటీల్లో రిక్రూట్‌మెంట్‌పై తర్జనభర్జన

- తాజాగా వీసీలతో త్రిసభ్య కమిటీ ఏర్పాటు
- రిక్రూట్‌మెంట్‌కు స్క్రీనింగ్ టెస్టు తప్పనిసరి
- ఈ అసెంబ్లీ ముందుకే మహిళా వర్సిటీ బిల్లు

హైదరాబాద్, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో యూనివర్సిటీల్లో బోధనా సిబ్బంది భర్తీపై అటు ప్రభుత్వం, ఇటు ఉన్నత విద్యామండలి ఎటూ తేల్చుకోలేకపోతున్నాయి. ఏం చేయాలన్న అంశంపై తర్జనభర్జనలు పడుతున్నాయి. ఓసారి కాలేజీ సర్వీస్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని యోచించగా, తాజాగా ఉన్నత విద్యామండలి వైస్ చాన్సలర్లతో త్రిసభ్య కమిటీని వేసింది. దీంతో వర్సిటీల్లో బోధనా సిబ్బంది భర్తీ కథ మళ్లీ మొదటికొచ్చినట్టయింది. శుక్రవారం మాసబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో వైస్ చాన్సలర్లతో (వీసీ) నిర్వహించిన సమీక్షలో త్రిసభ్య కమిటీని నియమించారు. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి అధ్యక్షతన వేసిన ఈ కమిటీలో ఉస్మానియా వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఎం కుమార్, మహాత్మా గాంధీ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ అల్తాఫ్ హుస్సేన్ సభ్యులుగా ఉన్నారు. రిక్రూట్‌మెంట్, కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీం, పదోన్నతులు, యూజీసీ నిబంధనలు, జీవో-15 ప్రకారం బోధనా సిబ్బంది నియామకంపై ఈ కమిటీ అధ్యయనం చేయనున్నది. మౌలిక వసతుల కల్పనకు వర్సిటీలు ఎంపీ ల్యాడ్స్, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్సార్) నిధుల కోసం ప్రయత్నించాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్ వీసీలకు సూచించారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే మహిళా వర్సిటీ యాక్ట్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నట్లు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్ వెల్లడించారు. సమావేశంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మన్లు ప్రొఫెసర్ ఎస్కే మహమూద్, ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, వర్సిటీల వీసీలు నిత్యానందరావు, యాదగిరిరావు, ఉమేశ్, శ్రీనివాస్, సూర్యా ధనుంజయ్, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

# గిరిజన లా కాలేజీపై సర్కారు శీతకన్ను

- 2021లో సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన కేసీఆర్
- తొలి గిరిజన గురుకుల లా కాలేజీగా గుర్తింపు
- ఎస్టాబ్లిష్‌మెంట్ జీవో జారీలో కాంగ్రెస్ సర్కారు మీనమేషాలు
- బార్ కౌన్సిల్ గడువు విధించినా ప్రభుత్వం నుంచి స్పందన కరువు
- నెలలుగా సెక్రటేరియట్‌లోనే జీవో ఫైల్ పెండింగ్
- జీవో వస్తేనే లా పట్టాలకు గుర్తింపు.. విద్యార్థుల నిర్వేదం

సంగారెడ్డి, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ): సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నాడు కేసీఆర్ ఏర్పాటుచేసిన దేశంలోని తొలి గిరిజన రెసిడెన్షియల్ లా కాలేజీ ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం శీతకన్ను వేసింది. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తానంటున్న సీఎం రేవంత్‌రెడ్డి ఈ కాలేజీకి 'ఎస్టాబ్లిష్‌మెంట్ జీవో'ను జారీ చేయకుండా గిరిజన విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నారు. ఈ గిరిజన లా కాలేజీకి 'బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా' గుర్తింపు లభించాలన్నా, వచ్చే ఏడాది గిరిజన విద్యార్థులు లా డిగ్రీ పొందాలన్నా ఎస్టాబ్లిష్‌మెంట్ జీవో తప్పనిసరి ఉండాలి. ఈ జీవో జారీలో సర్కారు మీనమేషాలు లెక్కపెడుతున్నది. కాలేజీ మొదటి బ్యాచ్ విద్యార్థుల ఫైనల్ ఇయర్ పరీక్షల ప్రారంభంలోగా ఎస్టాబ్లిష్‌మెంట్ జీవో ఉండాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గడువు విధించింది. ఆడిటింగ్ కమిటీ కూడా ఎస్టాబ్లిష్‌మెంట్ జీవో తప్పనిసరి అని పట్టుబడుతున్నా రేవంత్‌రెడ్డి సర్కార్‌లో కదలిక రావడం లేదు. ఈ జీవో కోసం కళాశాల ప్రిన్సిపాల్, తెలంగాణ ట్రైబలర్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ (గురుకులం) ప్రభుత్వానికి లేఖలు రాసినా ఫలితం కనిపించడం లేదు. ఈ జీవో ఫైలు నెలల తరబడి సెక్రటరియేట్‌లో పెండింగ్‌లో మగ్గుతున్నది. దీంతో రేవంత్‌రెడ్డి ప్రభుత్వ తీరుపై గిరిజన లా కాలేజీ విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### 2021లో దేశంలోనే తొలి గిరిజన లా కాలేజీగా ప్రారంభం

గిరిజనులు అన్నిరంగాల్లో ముందుండాలన్న సంకల్పంతో కేసీఆర్ దేశంలో మొట్టమొదటి గిరిజన రెసిడెన్షియల్ లా కాలేజీని ఏర్పాటుచేశారు. 2021 మార్చిలో సంగారెడ్డిలో గిరిజన బాలుర రెసిడెన్షియల్ లా కాలేజీని అప్పటి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు, సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రారంభించారు. తొలుత 60 సీట్లు కేటాయించారు. 2020-21లో 32 మంది విద్యార్థులతో మొదటి బ్యాచ్ ప్రారంభమైంది. ప్రస్తుతం కాలేజీలో 147 మంది విద్యార్థులు లా చదవుతున్నారు. ఫైనలియర్‌లో 31 మంది విద్యార్థులు ఉన్నారు. వచ్చే ఏడాది గిరిజన లా కాలేజీ నుంచి మొదటి బ్యాచ్ విద్యార్థులు లా పట్టాలతో బయటకు రానున్నారు. 'ఎస్టాబ్లిష్‌మెంట్ జీవో' జారీ చేస్తేనే ఆ విద్యార్థుల పట్టాలకు గుర్తింపు ఉంటుంది. రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం కారణంగా విద్యార్థుల భవిష్యత్తుకు నీలినీడలు కమ్ముకుంటున్నాయి. సంగారెడ్డి గిరిజన బాలుర రెసిడెన్షియల్ లా కాలేజీకి ఎస్టాబ్లిష్‌మెంట్ జీవో తప్పనిసరి. ప్రభుత్వం ఇప్పటికైనా జీవో జారీ చేయాలని విద్యార్థులు, గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

సంగారెడ్డిలోని గిరిజన బాలుర రెసిడెన్షియల్ లా కాలేజీ

### జీవోపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి

ఎస్టాబ్లిష్‌మెంట్ జీవో జారీ ఫైల్‌పై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నది. ఈ జీవో ఇవ్వాలని లిఖిత పూర్వకంగా కోరాం. జీవోను త్వరగా తెచ్చుకోవాలని బార్ కౌన్సిల్ ఇండియా సూచిస్తున్నది. ఆడిటింగ్ విభాగం తప్పనిసరి అని పేర్కొన్నది. సొంత భవనం, పూర్తిస్థాయి సిబ్బంది నియామకం, నిధుల విడుదల సాధ్యమవుతుంది.

- నిరీక్షణ్‌రావు, లా కళాశాల ప్రిన్సిపాల్, సంగారెడ్డి

### గిరిజన విద్యార్థుల కలను నిజంచేసిన కేసీఆర్

గిరిజనుల బాగుకోసం నాడు కేసీఆర్ దేశంలోనే తొలి గిరిజన గురకుల లా కాలేజీని ఏర్పాటుచేశారు. న్యాయశాస్త్రం చదవాలన్న గిరిజన విద్యార్థుల కలను కేసీఆర్ నిజం చేశారు. మా భవిష్యత్తు కోసం కేసీఆర్ కళాశాల ఏర్పాటు చేస్తే రేవంత్‌రెడ్డి సర్కార్ ఆ జీవోను జారీ చేయడమే లేదు. దాంతోనే మాపట్టాలకు గుర్తింపు ఉంటుంది.

-ఆకాశ్ నాయక్, ఫైనలియర్ విద్యార్థి

### జీవో జారీలో తాత్సారం తగదు

లా ఫైనలియర్ చదువుతున్న మాకు ఎస్టాబ్లిష్‌మెంట్ జీవో రాక ఆందోళనగా ఉన్నది. ఆ జీవో ఉంటేనే లా పట్టాకు విలువ, గుర్తింపు ఉంటుంది. ప్రభుత్వం జీవో జారీలో తాత్సారం చేయడంతో మనోస్థైర్యం దెబ్బతింటుంది. పూర్తిగా లా చదవడంపై దృష్టిపెట్టాల్సిన ఫైనలియర్ విద్యార్థులం జీవో కోసం ఎదురుచూడాల్సి వస్తుంది.

-లోకాలాల్ రాథోడ్, ఫైనలియర్ విద్యార్థి

## రాజ్యసభకు ఎన్నికైన ఆర్ కృష్ణయ్య

### బీసీ సంఘాల అభినందనలు

హైదరాబాద్, డిసెంబర్13 (నమస్తే తెలంగాణ): రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్యకు బీసీ సంఘాలు అభినందనలు తెలిపాయి. ఎంపీగా ఎన్నికైనట్టు నియామక పత్రం అందుకున్న కృష్ణయ్యను బీసీ సంఘాల నేతలు గవ్వల భరత్‌కుమార్, గుజ్జ కృష్ణ, విద్యార్థి సంఘం నేత వేముల రామకృష్ణ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు కృష్ణయ్యతో పాటు సానా సతీశ్, బీదా మస్తాన్‌రావు కూడా రాజ్యసభకు ఎన్నికయ్యారు.

## 40% ఫిట్మెంట్‌తో పీఆర్సీ అమలుచేయాలి

### ఉద్యోగుల సంఘం డిమాండ్

హైదరాబాద్, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ) : పీఆర్సీ నివేదికను త్వరగా తెప్పించుకుని 40 శాతం ఫిట్మెంట్‌ను ప్రకటించాలని తెలంగాణ ఉద్యోగుల సంఘం (టీఈఏ) ప్రభుత్వాన్ని కోరింది. అసోసియేషన్ అత్యవసర రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షురాలు జీ నిర్మల అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. పాత పింఛన్‌ను అమలుచేయాలని, పెండింగ్ డీఏలు, బిల్లులు చెల్లించాలని కోరారు. సమావేశంలో సంఘం ప్రతినిధులు చిలగాని సంపత్‌కుమారస్వామి, ఏజే సుగంధిని, జీ రవీందర్‌రెడ్డి, సత్యనారాయణ, మల్లేశ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా మల్కాపూర్ చెరువులో యుద్ధట్యాంకు ట్రయల్‌రన్ వేస్తున్న ఓడీఎఫ్ అధికారులు

## యుద్ధ ట్యాంకర్ల ట్రయల్ రన్ సక్సెస్

కొండాపూర్, డిసెంబర్ 13 : దేశ రక్షణ అవసరాలకు కావాల్సిన యుద్ధ ట్యాంకులను ఆధునిక టెక్నాలజీతో తయారుచేస్తున్నామని, సంగారెడ్డి జిల్లాలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ దేశానికి తలమానికం అని కందిలోని ఓడీఎఫ్ హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్ శివశంకర ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం కొండాపూర్ మండలం మల్కాపూర్ పెద్ద చెరువులో రెండు యుద్ధ ట్యాంక్‌లను ట్రయల్‌రన్ చేశారు. యుద్ధ సమయంలో సైనికులను ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి తరలించడానికి ఈ యుద్ధ ట్యాంకులు ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. ఆర్మీకి ఇప్పటి వరకు 2 వేలకు పైగా యుద్ధట్యాంకులను కంది ఓడీఎఫ్ నుంచి పంపించినట్టు చెప్పారు.

## ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చండి

- ప్రభుత్వానికి టీజీఈజేఏసీ వినతి

హైదరాబాద్, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులకు సంబంధించి పెండింగ్ డిమాండ్లను నెరవేర్చాలని తెలంగాణ ఎంప్లాయీస్ జేఏసీ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు జేఏసీ నేతలు శుక్రవారం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సీపీఎస్ రద్దు చేయాలని, పాత పింఛన్‌ను పునరుద్ధరించాలని, జీవో-317 బాధితులకు సూపర్‌న్యూమరీ పోస్టులు క్రియేట్ చేయాలని, ఉపాధ్యాయ ఏకీకృత సర్వీస్‌రూల్స్‌ను అమలుచేయాలని తదితర 55 డిమాండ్లను మంత్రి ముందుంచారు. వినతిపత్రం అందజేసిన వారిలో జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ శ్రీనివాస్‌రావు, ముజీబ్ హుస్సేని, ఎనుగుల సత్యనారాయణ, వీ రవీందర్‌రెడ్డి, కస్తూరి వెంకటేశ్వర్లు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు టీజీఈసీడబ్ల్యూఏ కార్యవర్గం ఎన్నిక

హైదరాబాద్, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (టీజీఈసీడబ్ల్యూఏ) నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకోనున్నట్టు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జీసీ రెడ్డి తెలిపారు. ఎర్రగడ్డ సుందర్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించే సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక జరుగనున్నట్టు చెప్పారు. ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్లంతా హాజరుకావాలని పిలుపునిచ్చారు.

# కమీషన్‌కు కరెంట్ అకౌంట్లు!

- సైబర్ దొంగల చేతికి తాళాలిస్తున్న బ్యాంకర్లు
- కరెంట్ అకౌంట్ల నుంచే 60 శాతం మేర భారీ మోసాలు
- దేశవ్యాప్తంగా విస్తరించిన బ్యాంకర్ల నెట్‌వర్క్
- బ్యాంకర్లపై చర్యలకు వెనుకాడుతున్న పోలీసులు

హైదరాబాద్, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ): ఖాతాదారులు సైబర్ మోసాలబారిన పడకుండా బ్యాంకర్లు సలహాలు, సూచనలు ఇవ్వాలి. ఖాతాదారులను కంటికి రెప్పలా కాపాడుకోవాలి. కానీ కొందరు బ్యాంకర్లు నేరస్థులతో చేతులు కలిపి అమాయకులను మోసాల్లో భాగస్వాములు చేస్తున్నారు. దొంగలతో కలసి బ్యాంకర్లు చేస్తున్న దందాపై ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (ఐ4సీ) కీలక విషయాలు వెల్లడించింది. దేశవ్యాప్తంగా సైబర్ నేరాల్లో బ్యాంకర్ల నెట్‌వర్క్ కీలక పాత్ర పోషిస్తున్నట్టు సైబర్ సెక్యూరిటీ అధికారులు అంచనా వేస్తున్నారు. ఏ రాష్ట్రంలో చూసినా రూ.కోట్లాది సైబర్ నేరాల్లో 'మ్యూల్ అకౌంట్స్' ద్వారా జరిగిన లావాదేవీలే అత్యధికంగా ఉన్నట్టు చెబుతున్నారు. ఈ కరెంట్ అకౌంట్స్ తెరవడంలో పలువురు బ్యాంకు సిబ్బంది సైబర్ నేరగాళ్లు, ఏజెంట్లు ఇచ్చే కమీషన్లకు కక్కుర్తి పడుతున్నట్టు ఐ4సీ అంచనా వేస్తున్నది. సైబర్ నేరగాళ్లు లూటీ చేసిన అమౌంట్‌ను ఇండియన్ కరెంట్ అకౌంట్స్‌కు బదిలీ చేస్తుండగా వాటి నుంచి నగదును విత్ డ్రా, విదేశీ అకౌంట్స్‌కు బదిలీ, క్రిప్టోగా మార్చుతున్నట్టు ఐ4సీ అధికారులు చెబుతున్నారు. ఈ మొత్తం వ్యవహారంలో సైబర్ దొంగలకు తాళాలు అందించే బాధ్యతను బ్యాంకర్లే తీసుకోవడం ద్వారా.. 'కంచే చేను మేస్తున్న' చందంగా ఉందని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు చెబుతున్నారు. దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న బ్యాంకర్ల నెట్‌వర్క్ ద్వారా జరుగుతున్న సైబర్ నేరాల్లో 60శాతం 'కరెంట్ అకౌంట్' ద్వారా జరుగుతున్నాయని తెలిపారు.

### దొంగలు, బ్యాంకర్లు దోస్తీ!

సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్న బ్యాంకర్లకు భారీగా కమీషన్లు అందుతున్నాయని సమాచారం. ఒక్కో కరెంట్ ఖాతా తెరిచినందుకు లక్షల రూపాయలు కమీషన్ తీసుకుంటున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. సైబర్‌నేరగాళ్లకు ఆర్థిక నష్టాల్లో ఉన్న వాళ్లను ఎంపిక చేసుకునేందుకు ప్రత్యేకంగా ఏజెంట్లను నియమించుకుంటున్నారు. వారిలో విద్యార్థులు, వ్యాపారులు, నిరుద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు ఉంటున్నారు. వారిని బిజినెస్ పర్సన్స్‌గా చూపించి కరెంట్ అకౌంట్స్ ఓపెన్ చేస్తున్నారు. పాస్‌బుక్స్, ఏటీఎం కార్డ్స్, సిమ్ కార్డ్స్, ఫోన్లు ఏజెంట్ల దగ్గర, ఒక్కోసారి బాధితుల దగ్గర ఉంటాయి. అకౌంట్‌లోకి వచ్చే నగదులో 10-20శాతం కమీషన్ ఇస్తున్నారు. అక్రమార్కులతో చేతు లు కలిపిన బ్యాంకర్లపై చర్యలు తీసుకోవడంలో పోలీసులు వెనుకాడుతున్నారు. ఈ కేసుల్లో కింగ్‌పిన్‌ల పాత్ర పై ఆరా తీస్తున్నామని చెబుతున్నా వారిని పట్టుకోవడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారు.

వాణిజ్య

## ట్రిలియన్ డాలర్ల ఎకానమీయే లక్ష్యం: మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్, డిసెంబర్ 13 (నమస్తేతెలంగాణ): రానున్న పదేండ్లలో తెలంగాణను ట్రిలియన్ డాలర్ల (రూ. 84 లక్షల కోట్లు) ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటించారు. ఏఐ, సెమీ కండక్టర్ల ఉత్పత్తి, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాలు ఈ అసాధారణ ఆర్థిక వ్యవస్థకు చోదక శక్తులుగా మారనున్నాయని విశ్లేషించారు. ఏఐలో దిగ్గజ కంపెనీ ఫెనామ్ శుక్రవారం హైటెక్‌సిటీలో నిర్వహించిన 'ఐయామ్ ఫెనామ్ ఇండియా' సదస్సు ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా భవిష్యత్‌లో నిపుణులైన మానవ వనరులను అందిస్తామని మంత్రి వెల్లడించారు.

# -1,207 నుంచి +924 వరకు

**తీవ్ర ఒడిదొడుకుల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు • లాభనష్టాల మధ్య ఊగిసలాడిన సూచీలు**

**చివరకు సెన్సెక్స్ 843, నిఫ్టీ 220 పాయింట్లు వృద్ధి**

ముంబై, డిసెంబర్ 13: దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం తీవ్ర ఒడిదొడుకులకు లోనయ్యాయి. సూచీలు లాభనష్టాల మధ్య ఊగిసలాడాయి. ఉదయం భారీగా నష్టాలు ఎదురవగా, ఆఖర్లో తేరుకుని లాభపడ్డాయి. అమ్మకాల ఒత్తిడితో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్‌ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ ఉదయం ఏకంగా 1,207.14 పాయింట్లు పడిపోయింది. అయితే ఆ తర్వాత మదుపరుల నుంచి లభించిన కొనుగోళ్ల మద్దతుతో కోలుకున్నది. ఈ క్రమంలోనే 843.16 పాయింట్లు లేదా 1.04 శాతం పుంజుకొని 82,133.12 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో నైతే 923.96 పాయింట్లు లేదా 1.13 శాతం ఎగబాకడం గమనార్హం. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్‌ఎస్‌ఈ) సూచీ నిఫ్టీ కూడా ఇంట్రా-డేలో 367.90 పాయింట్లు దిగజారింది. కానీ ఆఖర్లలో 219.60 పాయింట్లు లేదా 0.89 శాతం పెరిగి 24,768.30 వద్ద నిలిచింది.

### ఇదీ సంగతి..

ఉదయం ఆరంభం నుంచే మెటల్, సర్వీసెస్, కమోడిటీస్, ఇండస్ట్రియల్స్ రంగాల షేర్లలో మదుపరులు లాభాల స్వీకరణకు దిగారు. టాటా స్టీల్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫిన్ సర్వ్ స్టాక్స్‌లో పెద్ద ఎత్తున సెల్లింగ్ ప్రెషర్ నమోదైంది. దీంతో సూచీలు ఒక్కసారిగా భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. అక్టోబర్‌లో పారిశ్రామికోత్పత్తి (ఐఐపీ) వృద్ధిరేటు 3.5 శాతానికి మందగించడం ఇన్వెస్టర్లను ఒకింత ఆందోళనకు గురిచేసింది. అయితే ద్రవ్యోల్బణం గతంతో పోల్చితే శాంతించడం మార్కెట్ సెంటిమెంట్‌ను బలపర్చింది. ఆహారోత్పత్తుల ధరలు తగ్గుముఖం పట్టడంతో నవంబర్‌లో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం 5.48 శాతంగా నమోదైంది. ముఖ్యంగా రాబోయే ద్రవ్యసమీక్షల్లో ఆర్బీఐ వడ్డీరేట్లను తగ్గించడానికున్న అవకాశాలను ఇది సజీవం చేసింది. అక్టోబర్‌లో ద్రవ్యోల్బణం 6.21 శాతంగా ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కన్జ్యూమర్ డ్యూరబుల్స్, ఎఫ్‌ఎంసీజీ షేర్లు ఆకట్టుకున్నాయి. టెలికం, టెక్నాలజీ, బ్యాంకింగ్, ఐటీ షేర్లూ లాభపడ్డాయి.



### అంతర్జాతీయంగా..

ఆసియా మార్కెట్లలో జపాన్, చైనా, హాంకాంగ్ సూచీలు నష్టపోయాయి. దక్షిణ కొరియా మార్కెట్ మాత్రం లాభపడింది. బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్ 0.54 శాతం ఎగిసి 73.77 డాలర్లు పలికింది. ఇక భారతీయ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత మదుపరులు తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటూనే ఉన్నారు. గురువారం మరో రూ.3,560.01 కోట్ల పెట్టుబడుల్ని ఉపసంహరించుకున్నారు.

## ఆల్గో ట్రేడింగ్‌లో రిటైల్ ఇన్వెస్టర్లు!

### పాల్గొనే అవకాశం కల్పించే దిశగా సెబీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 13: ఆల్గారిథ్మిక్ ట్రేడింగ్ (ఆల్గో ట్రేడింగ్)లో రిటైల్ మదుపరులకు పాల్గొనే అవకాశం కల్పించాలని క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ యోచిస్తున్నది. మార్కెట్ ప్రభావం, పారదర్శకతను పెంచడంలో భాగంగా డైరెక్ట్ మార్కెట్ యాక్సెస్ (డీఎంఏ) సదుపాయం ద్వారా ఆల్గో ట్రేడింగ్‌ను సెబీ పరిచయం చేసింది. ఇందులో తక్కువ లావాదేవీ ఖర్చులు, ఎక్కువ పారదర్శకత, అత్యుత్తమ ఆడిటింగ్, వేగవంతమైన ఆర్డర్లుంటాయి. సంస్థాగత మదుపరులకు సైతం పరిమితంగానే ఉండే ఈ సదుపాయాన్ని.. ఇప్పుడు రిటైల్ ఇన్వెస్టర్లకు ఇవ్వాలని సెబీ భావిస్తున్నది. మరోవైపు ప్రత్యామ్నాయ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ (ఏఐఎఫ్) కోసం ప్రో-రాటా హక్కుల్లో ఫ్లెక్సిబిలిటీని శుక్రవారం సెబీ పరిచయం చేసింది. అలాగే నమోదుకాని అంతర్జాతీయ సెక్యూరిటీస్ ఐడెంటిఫికేషన్ నెంబర్స్ లిస్టింగ్‌కు వాటి జారీదారులకు నిబంధనల సడలింపును సెబీ కల్పించింది. ఇక మార్కెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇనిస్టిట్యూషన్స్ (ఎంఐఐ)ల్లో ప్రతిపాదిత కీలక అధికారుల నియామకాల ప్రక్రియపై, క్లియరింగ్ కార్పొరేషన్స్ ఓనర్‌షిప్ డివర్సిఫైయింగ్ ప్రతిపాదనలపై అభిప్రాయాలను తెలియజేసేందుకున్న గడువును కూడా ఈ నెలాఖరుదాకా సెబీ పొడిగించింది.

## సాయి లైఫ్ ఐపీవో అదుర్స్

హైదరాబాద్, డిసెంబర్ 13: సాయి లైఫ్ సైన్సెస్ ఐపీవోకి పెట్టుబడిదారుల నుంచి విశేష స్పందన లభించింది. కంపెనీ జారీ చేసిన షేర్ల కంటే 10 రెట్లు అధిక బిడ్డింగ్‌లు వచ్చాయి. రిటైల్ ఇన్వెస్టర్లు ఎగబడి కొనుగోళ్లు జరిపారు. 3,88,29,848 షేర్లకుగాను 39,85,59, 690 షేర్ల బిడ్డింగ్ దాఖలయ్యాయి. వీటిలో క్వాలిఫైడ్ ఇన్స్టిట్యూషనల్ బయ్యర్ల కోసం జారీ చేసిన షేర్లకు 31 రెట్లు అధికంగా బిడ్డింగ్‌లు రాగా, నాన్-ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల 4.92 రెట్లు, రిటైల్ ఇండివిజల్ ఇన్వెస్టర్లు 1.37 రెట్లు అధిక బిడ్డింగ్‌లు వచ్చాయి. షేరు ధరల శ్రేణి రూ.522-549గా నిర్ణయించింది. ప్రమోటర్లు, ఇన్వెస్టర్ షేరుహోల్డర్లు, ఇతర షేరు హోల్డర్లకు చెందిన 3.82 కోట్ల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో విక్రయించడం ద్వారా రూ.2,092 కోట్లు నిధులను సమీకరించనున్న సంస్థ..తాజా ఈక్విటీ షేర్ల జారీ చేయడంతో మరో రూ.950 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నది.

## దిగొచ్చిన బంగారం

### తులంపై రూ.1,400 తగ్గిన ధర

న్యూఢిల్లీ, డిసెంబర్ 13: బంగారం ధరలు భారీగా తగ్గాయి. ఆభరణాల వర్తకులు, స్టాకిస్టులు అమ్మకాలకు మొగ్గుచూపడంతో పుత్తడి ధర మళ్లీ 80 వేల దిగువకు పడిపోయింది. దీనికి తోడు అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పడిపోవడంతో శుక్రవారం ఒకేరోజు తులం పుత్తడి రూ.1,400 తగ్గి రూ.79,500కి దిగొచ్చింది. అంతకుముందు రోజు ఇది రూ.80,900గా ఉన్నది. ఇటు హైదరాబాద్‌లోనూ 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.600 తగ్గి రూ.78,870కి దిగిరాగా, 22 క్యారెట్ ధర రూ.550 తగ్గి రూ.72,300కి దిగొచ్చింది.

### భారీగా తగ్గిన వెండి

వెండి ధరలు భారీగా తగ్గాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ పడిపోవడంతో కిలో రూ.4,200 తగ్గి రూ.92,800గా నమోదైంది. హైదరాబాద్‌లోనూ రూ.3,000 తగ్గి రూ.1,01,000గా నమోదైంది.

## వాహన ధరలు పెంచిన అశోక్ లేలాండ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 13: హిందుజా గ్రూపునకు చెందిన ఆటోమొబైల్ సంస్థ అశోక్ లేలాండ్..కమర్షియల్ వాహన ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. కమోడిటీ ధరలు భగ్గుమనడం, ద్రవ్యోల్బణం కారణంగా సంస్థపై పడుతున్న భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా వచ్చే నెల నుంచి కమర్షియల్ వాహన ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు వెల్లడించింది.

SUPER HIT.. నేడే చూడండి

సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
అర్జున్ ఎ/సి - కూకట్‌పల్లి 11.30AM,6.30PM
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.00AM,2.00PM
అంజలి ఎ/సి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
తాళ్కూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.15,6.15,9.15
మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట్ 11.15,2.30,6.15,9.45
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00AM,2.00PM
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.00,6.00,9.00
సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం 11.15AM,2.15PM
లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.30,2.30,6.30,9.30
AMB ఎఎంబి - గచ్చిబౌలి 9.45,12.05,4.50,6.45
ఎఎఎ - అమీర్‌పేట్ 10.30,1.05,7.30,10.30
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
సినీప్లానెట్ - కొంపల్లి 10.40,1.35,4.30,10.40
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 12.45,4.00,8.50,11.00
Cinépolis TNR - కొంపల్లి 10.00,4.10,11.15
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 11.00,4.10,10.20
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 11.00,4.30,10.30
Cinépolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 10.00,4.10,11.15
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.00,4.10,11.15
Cinépolis సుధ - శాలిబండ 1.00,4.30,7.30
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 11.30,2.10,4.50,10.20
AMR ఎఎంఆర్ - మౌలాలి 10.00,4.40,11.15
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 11.00,1.30,4.00,7.00
MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 12.00,8.00PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 9.00,3.15,7.30,10.55
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 11.15AM,7.00PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 11.00,1.50,4.40, 7.30,10.25
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.40,1.35,4.30,10.40
GPR జీపీఆర్ - కూకట్‌పల్లి 10.30,4.30,10.30PM
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 10.45,1.35,10.40
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 11.00,5.10,7.20
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 11.15,4.50,10.40
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00AM,2.00PM
సినీమార్ట్ - ఆర్.సి.పురం 11.00,1.50,4.40, 7.30,10.25PM
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15AM,2.15PM
జెపి ఎ/సి - చందానగర్ 11.00,1.50,4.40, 7.30,10.25

వరంగల్ జిల్లా: ఏషియన్ జెమిని - వరంగల్; వెంకట్రామ - వరంగల్; పివిఆర్ యస్2 - వరంగల్; ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ; ఏషియన్ ముకుంద్ - మహబూబాబాద్; స్వర్ణకళామందిర్ - జనగాం; కాకతీయ ఎ/సి - పరకాల
ఖమ్మం జిల్లా: సాయిరామ్ ఎ/సి - ఖమ్మం; విజయ్‌భాస్కర్ - భద్రాచలం; శాంతి 70 ఎ/సి - మధిర; బాలాజీ ఎ/సి - సత్తుపల్లి; సీతారామ - మణుగూర్
కరీంనగర్ జిల్లా: ఏషియన్ ఫ్యారడైజ్ - కరీంనగర్; మమత ఎ/సి - కరీంనగర్; ముక్తాశ్రీనివాస - కరీంనగర్; యస్‌విసి ప్రతిమా - కరీంనగర్; శ్రీరామ ఎ/సి - జగిత్యాల; ఊర్వశి ఎ/సి - గోదావరిఖని; శ్రీరామ - సుల్తాన్‌బాద్; యస్ఆర్ సినిమాస్ - మంథని; కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల; నటరాజ్ ఎ/సి - సిరిసిల్ల
మహబూబ్‌నగర్ జిల్లా: శ్రీనివాస - మహబూబ్‌నగర్; సాయిబాబా ఎ/సి - షాద్‌నగర్; యస్‌విసి మల్టిప్లెక్స్ - గద్వాల్; అశోక ఎ/సి - కల్వకుర్తి
నిజామాబాద్ జిల్లా: ఉషాప్రసాద్ - నిజామాబాద్; లలితమహల్ - నిజామాబాద్; పివిఆర్‌వేణు - నిజామాబాద్; పివిఆర్ జెఆర్ మాల్ - ఆర్మూర్
నల్గొండ జిల్లా: తిరుమల ఎ/సి - నల్గొండ; ఏషియన్ శ్రీనివాస - మిర్యాలగూడ; విట్రోస్ ఎ/సి - మిర్యాలగూడ; విష్ణురామ్ ఎ/సి - కోదాడ; జిహెచ్ఆర్ ఎ/సి - కోదాడ; తిరుమల ఎ/సి - సూర్యాపేట్; మనోజ్ ఎ/సి - దేవరకొండ
ఆదిలాబాద్ జిల్లా: నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్; యస్‌విసి జెమిని - మంచిర్యాల; రామకృష్ణ ఎ/సి - బెల్లంపల్లి; తిరుమల ఎ/సి - నిర్మల్; పిక్చర్ ప్యాలెస్ - ఆసిఫాబాద్
మెదక్ జిల్లా: సాయిదత్త 70 - మెదక్; సినీమ్యాక్స్ ఎ/సి - జహీరాబాద్; సితార ఎ/సి - సంగారెడ్డి; వెంకటేశ్వర ఎ/సి - సిద్దిపేట్; మహేశ్వరి - సదాశివపేట్
రంగారెడ్డి జిల్లా: లక్ష్మి ఎ/సి - తాండూర్; శైలజా ఎ/సి - వికారాబాద్
రాయచూర్ జిల్లా: చంద్రహాస్ ఎ/సి - గంగావతి
GLOBAL CINEMAS LLP